సూర్య www.suryaa.com

# ప్రజ్ఞ

suryaapragnamagazine@gmail.com

బుధవారం 2 జులై 2025

పేజీలు 8






# సమయం ఉంది మిత్రమా...!

## General English ★ GK ★ Reasoning




ప్రజ్ఞ సంచిక కోసం

క్యూఆర్ కోడ్

స్కాన్ చేయండి






# సమయం ఉంది మిత్రమా....!



ఈ రోజున ఎవరినైనా కదపండి.... సమయం లేదు అంటున్నారు. గ్రామీణ ప్రాంతాలనుండి పట్టణ ప్రాంతాల వరకు ప్రతివారు ఇదే మాట అంటారు. నిజంగా ఎవరికీ సమయం లేదా? లేదా అలా అంటున్నారా? లేదా లేనిపోని బిజీ తెచ్చిపెట్టుకొని సమయం లేదంటున్నారా? సాధారణంగా దేశాధ్యక్షులకి, ప్రధానులకి, ముఖ్యమంత్రులకి, బిజినెస్ పర్సన్స్‌కి సమయం ఉండదు. కానీ మనకేమయింది? మనం కూడా సమయం లేదూ లేదూ అంటూ మన గురించి పట్టించుకోవటం మనమే మానేస్తే సమయానికి విలువ ఏమయింది?

సాధారణంగా పోటీపరీక్షలకి ప్రిపేరయ్యే వారు ప్రభుత్వం ఒక పరీక్ష తేదీ ఇచ్చినప్పటికినీ ప్రిపరేషన్‌కి మరింత సమయం కావాలని అడుగు తుంటారు. ఇక్కడ సమయం అడగడం సబబే కానీ మిగిలిన విషయాలకు సమయం లేదని చెప్పడం అంతగా నప్పదు. పోటీ పరీక్షలకి ప్రిపేరయ్యే ఉద్యోగార్ధులు ఇప్పటినుండే రాబోయే నోటిఫికేషన్‌లకి చదువుకుంటే సమయం ఉంటుంది మిత్రమా! నోటిఫికేషన్ వచ్చిన తరువాత చదువుతానంటే సమయం సరిపోదు మిత్రమా! ఇప్పుడయితే సమయం ఉంది మిత్రమా! మీరెంతయినా చదువుకోవచ్చు. బేసిక్స్ కే ఒక ఎనిమిది నెలలు కావాలి- గ్రహించగలరు.

ఇక సాధారణంగా మనిషికి సమయం ఎందుకు సరిపోవటం లేదు? చెపుతాను చూడండి! ఒకప్పుడు ఐదు గంటల ప్రయాణం ఇప్పుడు రెండున్నర గంటలకి వచ్చేసింది. నా చిన్నపుడు ఒక ఫ్యామిలీలో కనీసం పదిమంది ఉండేవారు. వారి ఆలనా పాలనా అప్పట్లో చూసిన తల్లిదండ్రులకు నేడు ఇద్దరు బిడ్డలతోనే ఫ్యామిలీ. అయినా సమయం చాలడం లేదు. గతంలో ఒక ఉత్తరం చేరి దానికి తిరుగు జవాబు రావాలంటే కనీసం పదిరోజులు పట్టేది. కానీ నేడు సెకన్లలో సందేశాలు తెలిసి పోతున్నాయి. అది వాట్సప్ కానీయండి, ఇంకోటి కానీయండి. అయినా మన వద్ద సమయం లేదు. మళ్ళీ గమనించండి - ఒకప్పుడు గంటల తరబడి చాంతాడంత క్యూలో నిలబడి పనులు పూర్తి చేసుకోవాల్సి వచ్చేది. బ్యాంక్ పనులతో సహా. కానీ ఇపుడు మొబైల్‌లో సెకన్లలో లావాదేవీలు చేస్తున్నాము. అయినా సమయం లేదంటున్నాము. గతంలో ఆసుపత్రులకి వెళ్ళినపుడు ఆరోగ్య పరిక్షల రిపోర్టులు రావడానికి వారాల తరబడి జరిగేది. కానీ నేటి టెక్నాలజీ వల్ల గంటల్లో రోగ నిర్ధారణ జరుగుతుంది. అయినా మనిషికి సమయం లేదు.

ఎల్.పి.జి. (లిబరలైజేషన్, ప్రైవేటైజేషన్, గ్లోబలైజేషన్) వల్ల ప్రపంచం కుగ్రామంగా మారిపోయింది. వేగం పెరిగింది. సాంకేతికత గ్రామాల్లో సైతం పెద్ద పీట వేసింది. దూరాభారాలు తగ్గాయి. ఆధునికత వచ్చి చేరింది. ఈ ఆధునికత వలన నిశబ్బంగా తనను తాను కూర్చొని, తనను, ఎదుటివాళ్ళను అర్ధం చేసుకోవటానికి కేవలం ఒకే ఒక్క నిమిషం కూడా కేటాయించలేకపోవటం విచారకరం. అంగారక గ్రహంపై ఎవరున్నారు? ఏలియన్స్ వచ్చి పోతున్నారా? అని మాత్రం అద్భుతమైన పరిశోధనలు చేసేస్తుంటాం. కానీ పక్క ఫ్లాట్‌లో లేదా పక్కింటిలో ఎవరున్నారు అని కనీసం తొంగి కూడా చూడం. ఎందుకంటే మనకు సమయం లేదు. మొత్తం మొబైల్‌లోనే సమయం.

కనీసంలో కనీసం భావి భారత పౌరులను సైతం ప్రశాంతంగా చదువుకొని అర్ధం చేసుకోవటానికి సమయం ఇస్తున్నామా? అంటే అదీ లేదు. బట్టి కొట్టించి ఒకటి.. ఒకటి...రెండు...రెండు...రెండు... అంటూ ర్యాంకుల గోల తప్ప మానవ సంబంధాల పట్ల పిల్లలకి బోధన ఏది? బోధించేది ఎవరు? పిల్లలను యంత్రాల్లా తయారుచేయడం, పసితనం లోని భావోద్వేగాలు, సున్నితత్వంనకు వాళ్ళని దూరం చేయడం.... చివరకు ఎవరైతే లక్షలు లక్షలు పోసి చదివించిన తల్లిదండ్రులున్నారో వారినే వారి బిడ్డలు చూడని పరిస్థితి. అమెరికాకి వెళ్ళి తిరిగిరాని పరిస్థితి. ఎందుకంటే మనకు బిడ్డలతో కలసి కూర్చొని కాసేపు మాట్లాడటానికి సమయం లేదు.

**పుస్తకం చదవటానికి సమయం లేదు... తల్లిదండ్రులతో మాట్లాడటానికి సమయం లేదు.... బంధువులను పరామర్శించడానికి సమయం లేదు.... నేడు ఎవరిని కదిపినా సమయం లేదు అంటున్నారు. నిజంగా ఎవరికీ సమయం లేదా..? లేదా అలా అంటున్నారా...? ఐ.పి.ఎల్. ఆట చూడటానికి, మొబైల్ చాటింగుకు, రీల్స్ కొరకు మాత్రం సమయం ఉంటుంది. పోటీ పరీక్షలకి ప్రిపేరయ్యే ఉద్యోగార్ధులకు సమయపాలన చాలా ముఖ్యం. ఇప్పటినుండే రాబోయే నోటిఫికేషన్‌లకి చదువుకుంటే మీకు చాలా సమయం ఉంటుంది, నోటిఫికేషన్ వచ్చిన తరువాత చదువుతానంటే మాత్రం సమయం సరిపోదు మిత్రమా...!**



నిజం చెప్పనా? మనవద్ద సమయం ఉంది. కానీ లేదని మనం నటిస్తున్నాం. ఎంత విచిత్రం అంటే, ఒక చేతిలో టూవీలర్ హ్యాండిల్ మరో చేతిలో ఫోన్ లేదా చెవికి, మెడకు మధ్య మొబైల్. ఎందుకంటే మన వద్ద ఆగి మాట్లాడేందుకు సమయం లేదు. కారు నడుపుతూనే ఒక చేతిలో స్టీరింగ్, మరో చేతిలో ఛాటింగ్. అంటే ప్రాణాలు పోగొట్టుకోటానికి సమయం ఉంది. కానీ కాపాడుకోవటానికి సమయం లేదు. అరే గట్టిగా నలుగురితో మాటల్లో ఉన్నపుడు, ఆ మాటలు, ఆ మీటింగ్ ఎంతో విలువైనదైనా, మొబైల్ మీద దృష్టి పెట్టేస్తారు. ఒక్కరిగా ఉన్నపుడు మొబైల్‌ని వదలరు, నలుగురిలో ఉన్నపుడు మొబైల్‌ని వదలరు. అప్పటికప్పుడు అన్నీ కూడా అయిపోవాలసిందే.

పుస్తకం చదవటానికి సమయం లేదు. తల్లిదండ్రులతో మాట్లాడటానికి సమయం లేదు. బంధువులను పరామర్శించడానికి సమయం లేదు. ఆకాశం వైపు చూసే సమయం లేదు. అమావాస్య ఎప్పుడో, పౌర్ణమి, వెన్నెల ఎపుడో, వాటి దారిన అవి వచ్చి వెళ్ళి పోతున్నాయో కూడా పట్టించుకోం. ప్రకృతిని ఆస్వాదించే సమయం కూడా లేదు మనకు.

కానీ, కానీ... ఐ.పి.ఎల్. ఆట చూడటానికి సమయం ఉంది. వాటిల్లో జరిగే తొక్కిసలాటలో ప్రాణం పోగొట్టుకోటానికి సమయం ఉంది. టి.వి.ని అదే పనిగా చూస్తూ కళ్ళు రెండూ పోగొట్టుకోవటానికి లేదా ఆపరేషన్‌లు చేయించుకోవటానికి సమయం ఉంది. రీల్స్ కొరకు సమయం ఉంది. గంటల పాటు ఉపయోగపడని రాజకీయ చర్చల కొరకు సమయం ఉంది. కంటికి కనపడే ప్రతిదానికి మొబైల్‌లో స్పందించే సమయం ఉంది. వ్యతిరేకంగానో, అనుకూలంగానో స్పందించి వీడియోలు చేసే సమయం ఉంది. కానీ తనకోసం తన బిడ్డల కోసం, తన బంధువుల కోసం, సమాజం కోసం స్పందించే సమయం మాత్రం లేదు. పిచ్చి మనిషి...!



**హిస్టరీ రఫీసార్**
**అసిస్టెంట్ ప్రొఫెసర్**
**సెల్: 9848827238**



# ఐఎస్ఎస్‌లో..శుభాన్షు

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లోకి అడుగుపెట్టిన తొలి భారతీయుడిగా శుభాన్షు శుక్లా చరిత్ర సృష్టించారు. శుభాన్షుతోపాటు మరో ముగ్గురు వ్యోమగాములు ఈ నెల 25న అమెరికాలోని కెనడీ స్పేస్ సెంటర్ నుంచి స్పేస్‌ఎక్స్ వ్యోమనౌకలో ఐఎస్ఎస్‌కు వెళ్లారు. శుక్లా బృందం అక్కడ 14 రోజుల పాటు వివిధ అంశాలపై పరిశోధనలు చేయనుంది. 1984లో రాకేశ్ శర్మ తర్వాత అంతరిక్ష యానం చేసిన రెండో భారతీయ వ్యోమగామి శుక్లా.

అమెరికన్ వ్యోమగామి, నాసాకు చెందిన పెగ్గీ విట్సన్ కమాండర్‌గా ఉండే ఈ మిషన్‌లో శుక్లా పైలట్‌గా వ్యవహరిస్తారు. వీరితోపాటు పోలండ్‌కు చెందిన స్లావోష్ ఉజ్‌నైన్‌స్కీ, హంగరీకి చెందిన టిబోర్ కాపూ ఈ బృందంలో ఉన్నారు. వీరిద్దరూ మిషన్ స్పెషలిస్టులుగా వ్యవహరిస్తారు. పెగ్గీవిట్సన్ జీవరసాయన శాస్త్ర పరిశోధకురాలు, రోదసిలో 657 రోజుల 10గంటలు ఉన్నారు. అత్యంత వృద్ధురాలైన స్పేస్ వాకర్, అత్యంత ఎక్కువ సమయం స్పేస్ వాక్ చేసిన మహిళ. వివిధ మిషన్లలో భాగంగా రోదసిలో 60 గంటల 21 నిమిషాలు నడిచారామె.

యాక్సియం-4 మిషన్‌లో భాగంగా.. భారత వాయుసేన పైలట్, గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా మరో ముగ్గురు వ్యోమగాములతో కలిసి ఫ్లోరిడా (అమెరికా)లోని కెనెడీ స్పేస్ సెంటర్ నుంచి 'క్రూ డ్రాగన్' వ్యోమనౌకను మోసుకుంటూ స్పేస్ ఎక్స్ ఫాల్కన్ రాకెట్ నింగిలోకి దూసుకుపోయింది. శుభాన్షు శుక్లా భారత పౌరులను ఉద్దేశించి ఇది తన రోదసి యాత్రకు ప్రారంభం మాత్రమే కాదని, భవిష్యత్తులో భారత్ చేపట్టబోయే మానవసహిత యాత్రలకు నాంది అని పేర్కొన్నారు. దేశంలోని ప్రతి ఒక్కరూ తన యాత్రలో భాగం కావాలనుకుంటున్నానన్నారు. "మనందరం కలిసి భారత అంతరిక్ష కార్యక్రమాన్ని ఆరంభిద్దాం" అని పిలుపునిచ్చారు.

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరుకున్న వ్యోమగాములు 14 రోజులపాటు అక్కడే ఉండి 60 ప్రయోగాలు నిర్వహిస్తారు. వాటిలో ఏడు భారతదేశ పరిశోధకులు ఎంపిక చేసినవి. అందులో ముఖ్యమైనవి సూక్ష్మ శైవలాల (మైక్రో ఆల్గే)పై భారరహిత స్థితి ప్రభావం, స్పేస్ రేడియేషన్ ప్రభావాన్ని అంచనా వేసే ప్రయోగం. సూక్ష్మ శైవలాలను అంతరిక్ష ప్రయోగాల్లో ఆక్సిజన్ ఉత్పత్తికి ఉపయోగిస్తారు. అలాగే మైక్రో ఆల్గేను పోషకాలు అధికంగా గల ఆహారంగా పరిగణిస్తారు. రోదసిలో ఈ సూక్ష్మ శైవలాల ఆర్ఎన్ఏలో, ప్రొటీన్లలో, జీవరసాయన చర్యల్లో ఎలాంటి మార్పులు జరుగుతున్నాయో ఈ పరిశోధనలో భాగంగా అధ్యయనం చేస్తారు. అలాగే సూక్ష్మ గురుత్వాకర్షణ స్థితిలో కండరాల పునరుద్ధరణ, రోదసిలో పెసర, మెంతి సాగు.. రోదసిలో కండరాల క్షీణత పైన, మైక్రో గ్రావిటీలో కంప్యూటర్ తెరలను ఎక్కువగా వాడడం వల్ల వ్యోమగాములపై పడే శారీరక, బౌద్ధిక ప్రభావాలపైన పరిశోధనలు చేస్తారు. అత్యంత తీవ్రమైన వాతావరణాన్ని తట్టుకుని సైతం మనుగడ సాగించగలిగే టార్డిగ్రేడ్స్ (సూక్ష్మజీవులు) రోదసి వాతావరణంలో ఎలా ఉంటాయో తెలుసుకునేందుకు మరో పరిశోధన చేయనున్నారు.

ప్రధాని నరేంద్ర మోదీ అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో ఉన్న శుభాన్షు శుక్లాతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఐఎస్ఎస్ నుంచి చూసినపుడు భారత్ ఎంతో గొప్పగా, చాలా పెద్దగా కనిపించిందని శుక్లా చెప్పారు. మొదటిసారి బయటి నుంచి భూగోళాన్ని చూస్తే ఏ ఎల్లలూ లేవనిపించిందని, ఏకత్వ భావన కలిగిందని తెలిపారు.

# ఎకానమి

## APPSC, TGPSC గ్రూప్-1, 2 JL, DL

**సమ్మిళిత వృద్ధి**

- ఆర్థికాభివృద్ధి గమనాన్ని, తీరును సమ్మిళిత వృద్ధి తెలుపుతుంది.
- సమ్మిళిత వృద్ధి భావనను, ప్రపంచబ్యాంకు సుస్థిర సమ్మిళిత వృద్ధిగా పేర్కొంటుంది.
- వృద్ధి ఫలాలు అన్ని వర్గాల వారికి సమాన స్థాయిలో పంపిణీ కాకపోవటం వల్ల ఈ భావనకు ప్రాధాన్యత పెరిగింది.
- వృద్ధి ప్రతిఫలాలు పంపిణీ చేయకుండా గతంలో విస్మరించబడిన వర్గాల వారిని వృద్ధి ప్రక్రియలో భాగస్వాములను చేయటమే సమ్మిళిత వృద్ధి ప్రధాన లక్ష్యం.
- సమ్మిళిత వృద్ధి అంటే ఆర్థిక పురోగతి, దీనిలో ఎంపిక చేసిన కొద్దిమంది మాత్రమే కాకుండా ప్రతి ఒక్కరూ ప్రయోజనాలజను పంచుకుంటారు. ఇందులో పేదవారు, మైనారిటీలు మరియు మహిళలు వంటి అట్టడుగు వర్గాలవారుంటారు.
- మొత్తం ఆదాయంలో అతి స్వల్ప వాటా కల్గి గతంలో విస్మరించబడిన అట్టడుగు వర్గాల ప్రజలను వృద్ధి ప్రక్రియలో భాగస్వాములను చేసే ప్రక్రియగా సమ్మిళిత భావనను పరిగణించాలి.
- జనాభాలో దిగువ 20% జనాభాలో భాగమైన అట్టడుగు వర్గాలవారు మొత్తం జాతీయాదాయంలో కేవలం 2 నుండి 3 శాతం మాత్రమే వాటాను కలిగి ఉన్నారు. కావున 20% ప్రజలకు కనీసం 5 నుండి 10% వృద్ధి ప్రతిఫలాల పంపిణీ జరగాలని సమ్మిళిత వృద్ధి భావన ప్రతిపాదిస్తుంది.
- స్థూల ఆర్థికాంశాలలో సంతృప్తికరమైన ప్రగతి సాధించినప్పటికీ ఆర్థిక సంస్కరణల కాలంలో ఉపాధి అవకాశాలు పెరగలేదు. అదేవిధంగా పేదరిక నిర్మూలన, గ్రామీణ పట్టణ ప్రాంతాల వ్యత్యాసాలు, ప్రాంతీయ అసమానతలు, ఆదాయ సంపదల పంపిణీలో సమ్మిళిత వృద్ధికి, 12వ ప్రణాళికలో సత్వర, సుస్థిర, మరింత సమ్మిళిత వృద్ధి భావనలకు ప్రాధాన్యత ఇవ్వటమైనది.
- సమ్మిళిత వృద్ధి అంటే ఆర్థిక పురోగతి. దీనిలో ఎంపిక చేసిన కొద్దిమంది మాత్రమే కాకుండా ప్రతి ఒక్కరూ ప్రయోజనాలను పొందుతారు. ఇందులో పేదవారు,మైనారిటీలు మరియు మహిళల వంటి అట్టడుగు వర్గాలు ఉంటాయి.
- సమ్మిళిత వృద్ధి అనే భావన విస్తృతమైనది. దీనిలో ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక అంశాలు అంతర్భాగాలుగా ఉంటాయి. సమ్మిళితవృద్ధిలో ప్రధాన భాగాలు కింది విధంగా ఉంటాయి.

1. వ్యవసాయరంగంలో వృద్ధి
2. ఉపాధ కల్పన
3. పేదరిక నిర్మూలన
4. ప్రాంతీయ అసమానతల తొలగింపు.
5. అభిలషణీయమైన వృద్ధి
6. విద్య, వైద్యం, ఆరోగ్యం
7. మహిళలు, పిల్లల సంక్షేమం
8. అవస్థాపన సౌకర్యాల విస్తరణ
9. పర్యావరణ పరిరక్షణ అంశాలు.

**విత్త సమ్మిళితి : -**

- రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మాజీ గవర్నర్ - రఘురాం రాజన్ విత్త సమ్మిళిత సాధన కోసం పలు సూచనలు చేయడం కోసం వచికేత్‌మోర్ అధ్యక్షతన 2013లో కమిటీని ఏర్పాటు చేసారు.
- విభిన్న బ్యాంకింగ్ విధానాల ఏర్పాటు, చెల్లింపు బ్యాంకుల పరిచయం మరియు తక్కువ ఆదాయం ఉన్న కుటుంబాలు మరియు చిన్న వ్యాపారాలకు తగిన ఆర్థిక సేవలను నిర్ధారించటంపై దృష్టి పెట్టడం వంటి అనేక కీలక అంశాలపై సిఫార్సులను చేసింది. బ్యాంకింగ్ సేవలకు దూరంగా ఉన్న ప్రజలను విత్త సమ్మిళిత పరిధిలోకి చేర్చడం కోసం ప్రధానమంత్రి
- జన ధన యోజన పథకాన్ని 2014లో ఏర్పాటు చేసారు.
- ప్రధానమంత్రి జనధన్ యోజన పథకంలో భాగంగా జీరో బ్యాలెన్స్ ఖాతా సౌకర్యం కల్పించి రూపే డెబిట్ కార్డులను అందించడం జరిగింది.

**ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న ప్రధాన సవాళ్ళు : -**

1. ఇప్పటివరకు విస్మరించబడిన వర్గాల ప్రజలకు సమ్మిళిత వృద్ధి ద్వారా ప్రయోజనాలను సమకూర్చడం.
2. మహిళలు, పిల్లలు, మైనారిటీలను వృద్ధి ప్రక్రియలో భాగస్వాములను చేయడం.




## సమ్మిళిత వృద్ధి

3. మహిళా సాధికారత సాధించడం.
4. అట్టడగు వర్గాలకు నిత్యావసర సేవల పంపిణీ
5. సాంఘిక అవస్థాపన సౌకర్యాల కొరత వలన విద్య, వైద్యం, మంచినీరు, ఆయుర్ధాయం, మొదలైన అంశాలలో వెనుకబడి ఉండటం, ఫలితంగా భారతదేశం యొక్క మానవ వనరుల అభివృద్ధి సూచిక 193 దేశాలలో 130వ స్థానంలో ఉండడం.
6. ప్రపంచ పోటీని తట్టుకునేలా ఉత్పాదకరంగంలో సమర్ధతను పెంపొందించుకోవటంలో వెనుకబడడం
7. ప్రాంతీయ వ్యత్యాసాలు తొలగింపు.
8. గ్రామీణ-పట్టణ ప్రాంతాల మధ్య వ్యత్యాసాలను తొలగించడంలో వైఫల్యం.
9. పౌష్టికాహార లోపం.
10. గ్రామీణ అవస్థాపన సౌకర్యాల కల్పన
11. వ్యవసాయరంగంపై అధిక జనాభా ఒత్తిడి ఫలితంగా అల్ప ఉత్పాదకత, కమతాల విభజన, విఘటన, ప్రచ్ఛన్న నిరుద్యోగం, పేదరికం మొదలైనవి ఆర్థిక వ్యవస్థలో ప్రధానమైన సవాళ్ళుగా పేర్కొనవచ్చు.

**సమ్మిళిత వృద్ధి సాధన కోసం తీసుకున్న చర్యలు :-**

- సమ్మిళిత వృద్ధి కోసం ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోంది. కొన్ని ముఖ్యమైన పథకాలు కింది విధముగా ఉన్నాయి.

1. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం.
2. ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం.
3. ముద్రా బ్యాంక్ పథకం.
4. సర్వరక్షా అభియాన్
5. భారత్ నిర్మాణ్
6. స్వచ్ఛ భారత్ మిషన్
7. మిషన్ ఆయుష్మాన్
8. ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన
9. జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్
10. దీనదయాళ్ అంత్యోదయ యోజన - జాతీయ పట్టణ జీవనోపాధి మిషన్

**సమ్మిళితవృద్ధి - ప్రాక్టీస్ బిట్స్ :**

**1. సమ్మిళిత వృద్ధికి కీలకమైన సూచిక ఈ క్రింది వానిలో ఏది?**

ఎ. ఆదాయ అసమానతల తగ్గుదల.
బి. అధిక జిడిపి వృద్ధిరేటును సాధించడం.
సి. ధనిక పేదల మధ్య ఆర్థిక అసమానతలు పెరగడం.
డి. పెరుగుతున్న పేదరికం, నిరుద్యోగం.
జవాబు : ఎ

**2. ఈ క్రింది వానిలో ఏ అంశం సమ్మిళిత వృద్ధిని ఉత్తమంగా వివరిస్తుంది?**

ఎ. వ్యవసాయం కంటే పారిశ్రామికాభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చే వృద్ధి.
బి. సామాజిక సమానత్వం కంటే సాంకేతిక పురోగతి ద్వారా ఏర్పడే వృద్ధి.
సి. జిడిపిలో పెరుగుదలపై దృష్టి పెడుతూ వేగవంతమైన వృద్ధిని సాధించడం
డి. సమాజంలోని అన్ని వర్గాలకు, అణగారిన వర్గాలతో సహా ప్రయోజనం చేకూర్చే వృద్ధికి ప్రాధాన్యం.
జవాబు : డి

**3.సమ్మిళితవృద్ధి భావన ఈ క్రింది అంశాలకు దగ్గరి సంబంధం ఉంటుంది.**

ఎ. సరళీకరణ
బి. ప్రైవేటీకరణ సి. ప్రపంచీకరణ
డి. అవకాశాలకు సమాన ప్రాప్తి
జవాబు : డి

**4. సమ్మిళిత అభివృద్ధి భావనలో ఈ క్రింది ఏ అంశం సరిపోతుంది?**

ఎ. సేవల రంగాన్ని విస్తృతం చేయడం.
బి. గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రయోజనం చేకూర్చే వృద్ధి.
సి. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం కల్పించే వృద్ధి.
డి. పారిశ్రామికాభివృద్ధిని వేగవంతం చేయడం.
జవాబు : సి

**5. భారతదేశంలో సమ్మిళితవృద్ధిని సాధించడానికి ఈ క్రింది వాటిలో ప్రధాన అడ్డంకిగా ఉన్నది?**

ఎ. అల్ప వ్యవసాయ వృద్ధి రేటు.
బి. ఆదాయ, సంపదల అసమాన పంపిణీ
సి. ఆర్థిక వ్యవస్థలో అధిక ప్రభుత్వ జోక్యం
డి. అధిక ద్రవ్యోల్బణం.
జవాబు : బి

**6. డిజిటల్ ఇండియా చొరవ సమ్మిళిత వృద్ధికి ఏ విధంగా దోహదపడుతుంది?**

ఎ. అందరికీ డిజిటల్ అక్షరాస్యత మరియు ఇంటర్నెట్ సదుపాయాన్ని ప్రోత్సహించడం.
బి. ఎగుమతి ఆధారిత వృద్ధిని పెంపొందించడం.
సి. తయారీరంగ పరిశ్రమలకు ఊతం ఇవ్వడం.
డి. వ్యవసాయ రంగంలో అధిక వృద్ధిని సాధించడం ద్వారా ఉపాధిని కల్పించడం.
జవాబు : ఎ

**7. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం యొక్క ప్రధాన లక్ష్యం**

ఎ. స్టార్టప్‌లను ప్రోత్సహించడం.
బి. హామీతో కూడిన ఉపాధి అవకాశాలను కల్పించడం.
సి. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను విస్తరించడం.
డి. విదేశీ పెట్టుబడులను, సాంకేతికతలను ప్రోత్సహించడం.
జవాబు : బి

**8. సమ్మిళిత వృద్ధి సూచికను ప్రచురిస్తున్న సంస్థ ఏది?**

ఎ. అంతర్జాతీయ ద్రవ్యనిధి బి. ప్రపంచబ్యాంకు
సి. ప్రపంచ ఆర్థిక నివేదిక
డి. ఐక్యరాజ్య సమితి
జవాబు : సి

**9. ఆర్థిక చేరికను ప్రోత్సహించడానికి ఉద్దేసించిన పథకం ఈ క్రింది వానిలో ఏది?**

ఎ. ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన
బి. మేక్ ఇన్ ఇండియా
సి. ఆయుష్మాన్ భారత్
డి. ప్రధానమంత్రి ఆవాస్ యోజన
జవాబు : ఎ

**10. సమ్మిళితవృద్ధిని దీని ద్వారా కొలుస్తారు.**

ఎ. జిడిపి వృద్ధి రేటు
బి. తలసరి ఆదాయ వృద్ధిరేటు
సి. మానవ అభివృద్ధి సూచిక
డి. పేదరికపు సూచిక
జవాబు : సి

**11. జాతీయ ఆహార, భద్రతా చట్టం సమ్మిళితవృద్ధికి ఏ విధముగా దోహదపడుతుంది?**

ఎ. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను కల్పించడం.
బి. వేగవంతమైన పారిశ్రామికాభివృద్ధికి మద్ధతు
సి. విదేశీ పెట్టుబడులను ప్రోత్సహించడం.
డి. అట్టడుగు వర్గాలకు సబ్సిడీ ఆహార ధాన్యాలు అందేలా చూడడం.
జవాబు : డి



ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.

సూర్య


# GENERAL ENGLISH for All Competitive Exams

(Continued from previous issue...)

68. A : Amrita is getting married next month B: Amrita will get married next month.
Read the statements (a) and (b) and choose the right option.
a) only (a) is correct
b) only (b) is correct
c) Both (a) and (b) are correct
d) Both (a) and (b) are incorrect

69. This man on TV said that dinosaurs
Choose the later part of the sentence which is grammatically correct.
a) had been around for 250 million years.
b) were about 250 million years.
c) were around for 250 million years.
d) have been for 250 million years

70. I wonder if we the doctor to look at Mary.
Choose the correct answer.
a)haven't ask
b) hadn't ask
c) shouldn't ask
d) couldn't ask

71. Sameer never minds the deserving persons.
Choose the correct option to complete the sentence.
a) helping b) in helping
c) helps d) to help

72. I have already breakfast.
Choose the correct option to complete.
a) eating b) eats
c) eaten d) eat

73. She worked hard and all her obstacles through her will power.
Choose the correct option to complete the sentence.
a) overcoming b) overcomes
c) overcame d) comes over

74. The notorious gangster brought to the gallows crying.
Choose the correct answer to complete the sentence.
a) is b) have been
c) are d) were

75. Choose the sentence that contains the past perfect tense.
a) When I reached the station, the train has left.
b) When I reach the station, the train will leave
c) When I reached the station, the train had left.
d) When I am reaching the station, the train is left.

76. I to go and sit on the back bench.
Choose the option that is apt to fill in the blank
a) have4 asked by
b) am asked by c) is asked
d) was asked

77. Jumping on his horse, the farmer rode to the market .
The underlined part of the above sentence can be labelled as
a) Present Participle
b) Perfect Participle
c) Past Participle
d) Continuous Participle

78. Choose the correct option to complete the sentence.
A : What's happened ?
B : Unfortunately, the old man his leg in an accident.
a) has hurt b) have hurt
c)has hurts d) has hurted

79. He told me that he the task.
Choose the correct option to complete the sentence.
a) finish b) will finishes
c) had finished
d) has being finishing

80. My mother usually Yoga daily , but these days she .
Choose the appropriate option to complete the given sentence.
a) does, is walking
b) is walking, does
c) did, walking
d) do , is walking

81. Look ! The children .
Choose the correct option to complete the sentence.
a) is crying b) are crying
c) was cried d) is cried

82. When my father was a student, he a personal computer.
Choose the correct answer to complete the sentence.
a) doesn't have
b) didn't have
c) does have d) hasn't had

83. A woman called to report a burglary. It at five in the evening while she the news on TV
Choose the correct answer to complete the sentence.
a) happened, watched
b) happened, had watched
c) had happened, had watched
d) happened, was watching

84. We should for excellence for everything we .
Choose the correct answer to complete the sentence.
a) strived, do b) strive, doing
c) strive, do d) striving, doing

85. Identify the sentence that has a modal auxiliary verb. I to write a report.
a) has been asked
b) have been asked
c) am been asked
d) will being asked

86. I was sorry for him but I him and I felt bad about that
Choose the correct option to fill in the given blank.
a) will not help
b) has not helped
c) did not helped
d) could not help

87. Things better if I get a job and earn some money.
Choose the correct option to complete the sentence.
a) was b) will be
c) had been
d) would have been

88. The sweater when it was washed.
Choose the correct option to complete the sentence.
a) shrank b) shrunk
c) had shrank
d) had been shrunk

89. How long waiting for me?
Choose the correct option to fill in the given blank.
a) do you been
b) will you
c) have you been
d) have you been

90. The warring families did go to any length for satisfying their ego.
Choose the appropriate option to express the phrase `did go'.
a) went b) did went
c) did going d) go

91. Let the dustbin away from the eatables.
Choose the appropriate word to complete the sentence.
a) be kept b) is kept
c) been kept d) being kept

92. If you to bed late, you are grumpy in the morning.
Choose the appropriate word to complete the sentence.
a) went b) go
c) had gone d) goes

93. I wish I a car. It would make life so much easier.
Choose the suitable option to complete the sentence.
a) have b) having
c) am having d) had

94. `` Why to bed so early last night''? Sarah asked Mary.
Choose the suitable option to complete the sentence.
a) do you go b) you went
c) did you go
d) would you go

95. I am forward to our tour scheduled next week.
Choose the suitable answer to complete the sentence
a) seeing b) watching
c) looking d) observing

## Tense Chart with Rules



| | Present<br>है, हैं, हो, हूँ | Past<br>था, थे, थी | Future<br>गा, गे, गी |
|---|---|---|---|
| Indefinite | Do/ Does | Did | Will |
| Continuous | Is/Am/Are + V4 | Was/Were + V4 | Will be + V4 |
| Perfect | Has/Have + V3 | Had + V3 | Will have + V3 |
| Perfect Continuous | Has/Have + been + V4<br>Since/For | Had + been + V4<br>Since/For | Will have + been + V4<br>Since/For/From |

# TENSES

### KEY

| | | | |
|---|---|---|---|
| 68.(c) | 69.(c) | 70.(c) | 71.(a) |
| 72. (c) | 73.(c) | 74.(a) | 75.(c) |
| 76.(d) | 77.(a) | 78.(a) | 79.(c) |
| 80. (a) | 81.(b) | 82.(b) | 83.(d) |
| 84. (c) | 85.(b) | 86.(d) | 87.(b) |
| 88.(a) | 89.(d) | 90.(a) | 91.(a) |
| 92.(b) | 93.(d) | 94.(c) | 95.(c) |

KVR Sir,
KVR English Academy app
Cell 9391057113



# డియస్సీ టెట్ ప్రత్యేకం

# జాగ్రఫీ



(గత సంచిక తరువాయి)

## వర్షం - నదులు

8. పశ్చిమ బెంగాల్, ఢిల్లీ, లక్నోలకు ఋతుపవనాలు ఏ దిశ నుండి వర్షాన్ని ఇస్తాయి.
   1. తూర్పు నుండి 2. పశ్చిమం నుండి
   3. ఉత్తరం నుండి 4. దక్షిణం నుండి
9. నీటిని శుద్ధి చేయుటకు ఉపయోగించునవి
   1. న్యూట్రిషన్ బిళ్ళలు 2. డి.ఇ.సి. బిళ్ళలు
   3. హెూలోజెన్ బిళ్ళలు 4. విటమిన్ బిళ్ళలు
10. తూర్పు కోస్తాలో భయంకర తుఫాను సంభవించిన సంవత్సరం
   1. 2004 2. 2011
   3. 2014 4. 1977
11. డెల్టాలు ఈ ప్రాంతంలో ఏర్పడును.
   1. ఉపనదులు, నదిలో కలిసేచోట
   2. నదుల సంగమం ప్రాంతంలో
   3. సముద్రాలు, మహాసముద్రాలలో కలిసేచోట
   4. నదులు సముద్రంలో కలిసే చోట
12. ఈ క్రింది వానిలో సరైన దానిని గుర్తించండి.
   ఎ. గోదావరి నది పరివాహక ప్రాంతం : 3,12,872 చ.కి.మీ.
   బి. గోదావరి నది పొడవు 1465 కి.మీ.
   సి. గోదావరి నది తెలంగాణ రాష్ట్రంలోకి నిజామాబాద్ జిల్లాలోని కందకుర్తి వద్ద ప్రవేశిస్తుంది.
   డి. గోదావరి నది అంతర్వేది వద్ద బంగాళాఖాతంలో కలుస్తుంది.
   1. ఎ మరియు బి 2. బి మరియు సి
   3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి మరియు డి
13. క్రింది వాటిలో పశ్చిమ కనుమలు వ్యాపించిన రాష్ట్రాలను గుర్తించుము.
   1. ఆంధ్రప్రదేశ్, ఒడిశా, తమిళనాడు
   2. కర్ణాటక, మహారాష్ట్ర, కేరళ
   3. తెలంగాణ, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్
   4. తమిళనాడు, పశ్చిమబెంగాల్, తెలంగాణ
14. ఉష్ణోగ్రత పెరిగేకొద్దీ వాతావరణంలో నీటి ఆవిరి ఈ విధంగా ఉంటుంది.
   1. పెరుగుతుంది 2. తగ్గుతుంది
   3. స్థిరంగా ఉంటుంది 4. ఏ సంబంధం ఉండదు.
15. భాష్పీభవనం అనగా
   1. గాలిలో గల తేమ మంచుగా మారటం.
   2. నీటి ఆవిరి, నీరుగా మారి భూమిని చేరుట.
   3. నీరు, నీటి ఆవిరిగా మారటం
   4. నీటి ఆవిరి, నీరుగా మారుట.




16. క్రింది వాటిని పరిశీలింపుము.
   ప్రతిపాదన (ఎ) : పశ్చిమ కనుమలలో పర్వతీయ వర్షపాతం సంభవిస్తుంది.
   కారణం (ఆర్) : తేమతో కూడిన పవనాల మార్గంలో పర్వతాలు అడ్డు తగలటం వలన.
   1. (ఎ) నిజం కాని (ఆర్) తప్పు.
   2. (ఎ) తప్పు కాని (ఆర్) నిజం.
   3. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే, కాని (ఎ)కి (ఆర్) సరైన వివరణ కాదు.
   4. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరైన వివరణ
17. ఉష్ణోగ్రత పెరిగినపుడు ఆర్ద్రత
   1. తగ్గుతుంది 2. పెరుగుతుంది
   3. స్థిరంగా ఉంటుంది.
   4. ఆర్ద్రతకు ఎలాంటి సంబంధం ఉండదు.
18. క్రింది వాటిని పరిశీలింపుము.
   ప్రతిపాదన (ఎ) : ఎల్‌నినో పసిఫిక్ మహాసముద్రంలో పెరూ తీరంలో అల్పపీడనం ఏర్పడును.
   కారణం (ఆర్) : హిందూ మహాసముద్రంలో అధిక పీడన వాయురాశులను భారతదేశం ఆకర్షిస్తుంది.
   1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ.
   2. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ కాదు.
   3. (ఎ) నిజమైనది కాని (ఆర్) తప్పు
   4. (ఎ) తప్పు కాని (ఆర్) నిజమైనది.
19. జెట్ స్ట్రీమ్స్ ఏ ఆవరణంలో ఏర్పడుతాయి?
   1. స్ట్రాటో ఆవరణం 2. మీసో ఆవరణం
   3. ట్రోపో ఆవరణం 4. థర్మో ఆవరణం
20. జెట్ ప్రవాహాలు ఎంత ఎత్తులో ప్రయాణం చేస్తాయి?
   ఎ. 12 కి.మీ. బి. 12000 మీ
   సి. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి మరియు డి
21. క్రింది వాటిని జతపరుచుము.
   1. నైరుతీ ఋతుపవన కాలం ఎ. మార్చి -మే
   2. ఈశాన్య ఋతుపవన కాలం బి. డిసెంబరు - ఫిబ్రవరి
   3. శీతాకాలం సి. అక్టోబరు - నవంబరు
   4. వేసవికాలం డి. జూన్ - సెప్టెంబరు
   1. 1-బి,2-డి,3-ఎ,4-సి
   2. 1-సి,2-డి,3-బి,4-ఎ
   3. 1-ఎ,2-బి,3-సి,4-డి
   4. 1-డి,2-సి,3-బి,4-ఎ
22. వర్షమాపకం అనునది?
   1. వర్షగమనాన్ని తెలుపునది
   2. వర్షపాతాన్ని కొలిచే పరికరం
   3. ఎల్‌నినో, లానినోలను గురించి తెలుపుట
   4. రాబోయే వర్షపాతాన్ని అంచనా వేయునది.
23. ఐటిసిజడ్ ప్రాంతం వేటి మధ్య కలదు?
   1. ఆర్కిటిక్ వలయం - కర్కటరేఖ
   2. ఆర్కిటిక్ వలయం - మకర రేఖ
   3. కర్కట రేఖ - మకరరేఖ
   4. ఆర్కిటిక్ వలయం - అంటార్కిటిక్ వలయం
24. అభిసరణ అనగా
   1. ఆ ప్రాంతానికి బయట నుండి గాలులు వస్తాయి.
   2. ఆ ప్రాంతం నుండి బయటకు గాలులు వస్తాయి.
   3. బయటకు, లోపలికి గాలుల వ్యాకోచం
   4. భూ ఉపరితలం నుండి ఆకాశంలోకి గాలులు వ్యాకోచం.
25. అపసరణ అనగా
   1. ఆ ప్రాంతానికి బయటినుండి గాలులు వస్తాయి.
   2. ఆ ప్రాంతం నుండి బయటకు గాలులు వస్తాయి.
   3. బయటకు, లోపలికి గాలులు వ్యాకోచం
   4. భూ ఉపరితలం నుండి ఆకాశంలోకి గాలుల వ్యాకోచం.
26. మంచినీటి లభ్యత మంచు రూపంలో మరియు భూగర్భజల రూపంలో వరుసగా
   1. 1.4% , 7% 2. 68.7% , 1.4%
   3. 1.4% , 29.9% 4. 69.36%, 30.1%
27. వర్షాన్నిచ్చే మరియు ఊర్ధ్వ ప్రసరణ మేఘాలను ఈ క్రింది విధంగా అంటారు.
   1. నింబస్ 2. సిర్రస్ 3. క్యుములస్ 4. స్ట్రాటస్

**జవాబులు** :8)1, 9)3, 10)4, 11)4, 12)4, 13)2, 14)1, 15)3, 16)4, 17)2, 18)1, 19)3, 20)1, 21)4, 22)2, 23)3, 24)1, 25)2, 26)4, 27)1



పాదం సుధాకర్
ఫ్యాకల్టీ

## GENERAL KNOWLEDGE (CURRENT AFFAIRS) FOR ALL COMPITATIVE EXAMS

(Continued from previous issue...)

**6) The Central Government has announced Jnanpeeth Award for 2025 to whoom..?**

A) G. Sankara Kurup, (Malayalam)
B) Viswanatha Satyanarayana, C. Narayana Reddy & Ravuri Bharadhwaja
C) Rambhadracharya (Sanskrit) and Gulzar, (Urdu)
D) Vinod Kumar Shukla (Hindi).

**7) 2025 97th Oscar awards (Match the following recipients with their winning awards of 97th Oscar Awards 20025)**

Name of the Recipient.
1. Anora
2. Adrien Brody
3. Mikey Madison
4. Sean Baker
5. I'm Still Here.

a) Best Picture
b) Best Actor, The Brutalist
c) Best Actress, Anora.
d) Best Director, Anora
e) Best International Feature Film,

Choose the correct answer:
A)1-d, 2-c, 3-b, 4-a,5-e
B) 1-d, 2-C, 3-a, 4-b, 5-e
C) 1-a, 2-b, 3-c, 4-d, 5-e
D) 1-a, 2-b,3-d, 4-c, 5-e

**8) which is correct? .**

A. 2024 Bharat Ratna, India's highest civilian honour is given to five eminent personalitie. They are Karpoori Thakur, Mankombu Sambasivan (MS) Swaminathan, Pamulaparthi Venkata (P. V) Narasimha Rao, Lal Krishna Advani, and Chaudhary Charan Singh.
B. Lal Krishna Advani, former deputy prime minister of India, a founding member of the Bharatiya Janata Party (BJP), and a member of the Rashtriya Swayamsevak Sangh (RSS)
C. M.S. Swaminathan. M. Swami nathan is called as The "father of the Green Revolution, the father of regional rural banks. and he is widely recognized as the "Father of the Green Revolution in India".
D. PV Narasimha Rao is known as the 'Father of Indian Economics Reforms'. He served as the 1Oth Prime Minister of India from 1991 to 1996. 1991 New Economic Reforms were introduced during his ruling in India.
E. Karpoori Thakur, known as "Jan Nayak,' served as Bihar's 11th Chief Minister twice, from 1970-71 and 1977-79. He will be conferred the Bharat Ratna posthumously.

1)A, B, D . 2. A, C
3)B,C ,E 4. A, B, C,D ,E

**9) 2024 Nobel Peace Prize Winner**

1) Nobel Peace prize winner is the Organization Nihon Hidankyo
2) The Nihon Hidankyo is an Japanese Organization.
3) "The Japanese Organization Nihon Hidankyo was presented with the Nobel Peace Prize. for its efforts to achieve a world free of nuclear weapons and for demonstrating through witness testimony that nuclear weapons must never be

Choose the Correct Options:
A) 1 &2 are Correct.
B) 1,2 & 3 are Correct.
C) 1 &3 are Correct
D) None of the above

10) The 2024 Nobel Economics award winners Daron Acemoglu, Simon Johnson, and James A. Robinson which country ?

A) America B) British
C) South Korea D) Japan

**11) 2024 Nobel Chemistry prize winners are.?**

A) Victor Ambros and Gary Ruvkun (America)
B) David Baker (America), Demis Hassabis (British) and John M. Jumper (UK)
C) John Hopfield (American) and Geoffrey Hinton (British and Canadian)
D) Han Kang (South Korea)
E) Daron Acemoglu, Simon Johnson, and James A. Robinson (America)

**12) Sri Lanka The highest civilian honour of Sri Lanka "Mitra Vibhushana" was given to on 5 April 2025?**

A) Narendra modi B) Triumph
C) puthin
D) none of the above

**ANSWERS**

6)D 7)C 8)D 9)B 10)A 11)B 12)A



Y. Mallikharjuna Rao
MPPS Kottapalli,
Palnadu Dist.

Previovs Paper

# APPSC Group-2 Mains
# జనరల్ స్టడీస్ పేపర్-2

**సెక్షన్-ఎ ఇండియన్ & ఏ.పి. ఎకానమీ**

**1. జిఎస్‌టి కౌన్సిల్ (జిఎస్‌టిసి)కి సంబంధించి కింది స్టేట్‌మెంట్‌లలో ఏది/ఏవి తప్పు?**

1. జిఎస్‌టి కౌన్సిల్ అనేది భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 269ఎ ప్రకారము స్థాపించబడిన ఒక రాజ్యాంగ సంస్థ.
2. జిఎస్‌టి కౌన్సిల్ బాధ్యత వస్తువులు మరియు సేవల పన్నుకు సంబంధించిన సమస్యలపై సిఫార్సులు చేయడం.
3. జిఎస్‌టి కౌన్సిల్‌లో ప్రతి రాష్ట్రానికి సమాన ఓటు ఉండదు.
4. జిఎస్‌టి కౌన్సిల్ యొక్క నిర్ణయాలకు హాజరైన మరియు ఓటింగ్ చేస్తున్న సభ్యుల వెయిటెడ్ ఓట్లలో నాలుగింట మూడువంతుల మెజారిటీ అవసరం.

1. 1 మరియు 4 2. 2 మరియు 3
3. 1 మరియు 3 4. 4 మాత్రమే

**2. 1991లో భారతదేశం ఎదుర్కొన్న తీవ్రమైన బ్యాలెన్స్ ఆఫ్ పేమెంట్స్ సంక్షోభం క్రింది విధంగా వ్యక్తమైంది.**

1. అధిక ద్రవ్యోల్బణం, తక్కువ విదేశీ మారక నిల్వలు మరియు పెద్ద ద్రవ్యలోటు.
2. వేగవంతమైన పారిశ్రామిక వృద్ధి, పెరిగిన విదేశీ మారక నిల్వలు మరియు వాణిజ్య మిగులు
3. తక్కువ ద్రవ్యోల్బణం, అధిక విదేశీ మారక నిల్వలు మరియు సమతుల్య ఆర్థిక బడ్జెట్
4. బలమైన విదేశీ పెట్టుబడుల ప్రవాహం, తక్కువ ద్రవ్యోల్బణం మరియు ఆర్థిక లోటు

**3. 2024లో భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన పూర్వోదయ పథకానికి సంబంధించిన క్రింది ప్రకటనలలో సరైనవి ఏవి?**

1. పూర్వోదయ పథకం భారతదేశంలోని తూర్పు ప్రాంతంలో మౌలిక సదుపాయాలను మెరుగు పరచటానికి లక్ష్యంగా పెట్టుకుంది.
2. ఇది బక్సర్-భాగల్పూర్ ఎక్స్‌ప్రెస్‌వేకు సంబంధించినది.
3. న్యూఢిల్లీ-కోల్‌కతా పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి పూర్వోదయ పథకంలో భాగము.
4. గుజరాత్ రాష్ట్రం అభివృద్ధి దీని ప్రధాన లక్ష్యం.

1. 1,2 మాత్రమే 2. 1,2,3 మాత్రమే
3. 2,3,4 మాత్రమే 4. 1,2,3,4

**4. వ్యవసాయ పద్ధతులతో ముడిపడి ఉన్న పర్యావరణ ప్రభావాలను కింది వాటిలో ఏ ప్రకటనలు ఖచ్చితంగా వివరిస్తాయి?**

1. సింథటిక్ ఎరువులు మరియు పురుగుమందుల వాడకం నేల మరియు నీరు కలుషితానికి దారితీయవచ్చు.
2. సుస్థిర వ్యవసాయం నేల ఆరోగ్యాన్ని సంరక్షించడం మరియు జీవ వైవిధ్యాన్ని రక్షించడంపై దృష్టి సారిస్తుంది.
3. ఆధునిక వ్యవసాయ పద్ధతులకు మంచినీటి వనరుల క్షీణతకు సంబంధం లేదు.
4. మోనోకల్చర్ వ్యవసాయాన్ని విస్తరించడానికి మొత్తం పర్యావరణ వ్యవస్థ స్థిరత్వానికి సహాయపడుతుంది.

1. 2 మరియు 4 2. 3 మరియు 4
3. 1 మరియు 3 4. 1 మరియు 2

**5. 2023-24 క్యూ4లో కరెంట్ అకౌంట్ ఖాతా మిగులుకు ప్రాథమిక కారణం ఏమిటి?**

1. సరుకుల ఎగుమతుల్లో పెరుగుదల
2. సేవల ఎగుమతుల్లో పెరుగుదల
3. దిగుమతుల్లో తగ్గుదల
4. అధిక చెల్లింపులు

**6. ఆర్థిక సంస్కరణల అనంతర కాలంలో, భారత ఆర్థిక వ్యవస్థ క్రిందివైపుకు మళ్ళింది.**

1. ప్రభుత్వ నియంత్రణ పెరిగింది
2. విదేశీ వాణిజ్యం తగ్గింది.
3. మెరుగైన ప్రపంచీకరణ (గ్లోబల్ ఇంటిగ్రేషన్)
4. ప్రైవేట్‌రంగ వృద్ధిలో క్షీణత

**7. 2024-25 లో విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్ట్‌మెంట్‌ల (ఎఫ్‌పిఐ) గురించి క్రింది ప్రకటనలలో ఏది(వి) సరైనది(వి)?**

1. ఎఫ్‌పిఐ బాహ్య తరలింపులు (అవుట్ ఫ్లోలు) ఉన్నప్పటికీ భారత రూపాయి (ఐఎన్‌ఆర్) తక్కువ అస్థిరతతో ఇరుకైన శ్రేణిలో కదిలింది.
2. రుణ సాధనాలు మరియు రుణ చెల్లింపు బదిలీ (క్రెడిట్ డిఫాల్ట్ స్వాప్)లలో ఎఫ్‌పిఐల కోసం పెట్టుబడి పరిమితులను ఆర్‌బిఐ నిర్ణయించింది.
3. ప్రభుత్వ సెక్యూరిటీలలో మరియు కార్పోరేట్ బాండ్లలో ఎఫ్‌పిఐ పెట్టుబడి పరిమితులు మారలేదు.
4. అనుమతించిన పరిమితులకు మించిన ఎఫ్‌పిఐ పెట్టుబడులను తిరిగి వర్గీకరించడానికి ఆర్‌బిఐ ఒక కార్యాచణ వ్యూహం (ఆపరేషన్ ఫ్రేమ్ వర్క్)ను జారీ చేసింది.

1. 1 మరియు 2 మాత్రమే
2. 3 మరియు 4 మాత్రమే 3. పైవన్నీ
4. పైవేమీ కాదు.



**8. క్రింది వాటిలో జాతీయ ఆదాయాన్ని కొలిచే పద్ధతి కానిది ఏది?**

1. విలువ జోడించిన పద్ధతి
2. ఆదాయ పద్ధతి 3. వ్యయ పద్ధతి
4. ఖర్చు మరియు అకౌంటింగ్ పద్ధతి

**9. పారిశ్రామిక విధాన తీర్మానం 1956లోని ప్రధాన నిబంధనలు ఏవి?**

1. లైసెన్సింగ్ యొక్క నిబంధన
2. ప్రభుత్వరంగ విస్తరణ
3. చిన్న పరిశ్రమలకు ప్రాధాన్యత

1. 1 మరియు 2 మాత్రమే
2. 2 మరియు 3 మాత్రమే
3. 1 మరియు 3 మాత్రమే 4. 1,2,3

**10. జాతీయాదాయ స్థాయిలో మార్పు కారణంగా జరిగే పెట్టుబడి భాగాన్ని (పెరుగుదల లేదా తగ్గుదల) ఏమని అంటారు?**

1. స్థూల పెట్టుబడి 2. నికర పెట్టుబడి
3. ప్రేరేపిత పెట్టుబడి
4. స్వయం ప్రతిపత్తి పెట్టుబడి

**11. క్రింది ప్రకటనలలో ఏది తప్పు?**

1. మారక రేటు అంటే ఒక దేశం యొక్క కరెన్సీ మరొక దేశం యొక్క కరెన్సీకి మారే రేటు.
2. డైరెక్ట్ కోట్ అనేది ఒక యూనిట్ హోమ్ కరెన్సీకి మార్పిడి చేయగల విదేశీ కరెన్సీ యొక్క యూనిట్ల సంఖ్య
3. విదేశీ కరెన్సీలకు సంబంధించి దేశం తన కరెన్సీని నిర్వహించే వ్యవస్థను మారకపు రేటు పాలన అంటారు.
4. మారకపు రేటు పాలనలో రెండు ప్రధాన రకాలు ఉన్నాయి : ఫ్లోటింగ్ మారకపు రేటు మరియు స్థిర మారకం రేటు.

**12. ప్రకటన (ఎ) - భారత ప్రభుత్వ ఆర్ఇ 2024-25 ఆర్థిక లోటు జిడిపి లో 4.8%**
**ప్రకటన (బి) - ఇది 2025-2026 బి.ఇ. ఆర్థిక లోటు అంచనా కన్నా ఎక్కువ.**

1. ప్రకటన ఎ మాత్రమే సరైనది
2. ప్రకటన బి మాత్రమే సరైనది
3. రెండు ప్రకటనలు సరైనవి
4. ఎ మరియు బి రెండూ సరి కావు

**13. భారత ఆర్థిక వ్యవస్థలో నిరుద్యోగిత స్థాయిని అంచనా వేయడానికి మరియు లెక్కించడానికి జాతీయ గణాంక కార్యాలయం (ఎన్ఎస్ఓ) ఏ ప్రధాన పద్ధతిని ప్రామాణిక యంత్రాంగంగా ఉపయోగిస్తుంది?**

1. త్రైమాసిక ఉపాధి సర్వే (అవలోకన) (క్యూఇఎస్)
2. వార్షిక ఆర్థిక సర్వే
3. లేబర్ బ్యూరో ఎంప్లాయ్‌మెంట్ - నిరుద్యోగ సర్వే
4. పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే (పిఎల్ఎఫ్ఎస్) (సమయోచిత కార్మిక శక్తి అవలోకన)

**14. నిరుద్యోగం యొక్క క్రింది వర్గీకరణలలో ఏది ప్రధానంగా వ్యవసాయ రంగంతో సంబంధం కలిగి ఉంది?**

1. చక్రీయ నిరుద్యోగం
2. కాలానుగుణ నిరుద్యోగం
3. నిర్మాణాత్మక నిరుద్యోగం
4. ఘర్షణ / సంఘృష్టి నిరుద్యోగం

**15. స్టాండింగ్ డిపాజిట్ ఫెసిలిటి (యస్‌డిఎఫ్) ప్రవేశ పెట్టబడడం భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బిఐ) ద్రవ్య లభ్యత నిర్వహణ సహాయక నిర్మాణంను (లిక్విడిటీ మేనేజ్‌మెంట్ ఫ్రేమ్‌వర్క్) ఎలా మెరుగుపరుస్తుంది?**

1. బ్యాంకింగ్ వ్యవస్థలో మొత్తం ద్రవ్య లభ్యతను (లిక్విడిటీ) పెంచడం ద్వారా
2. (అనుషంగిక) హామీ / తనఖా (కొల్లేటరల్) అవసరం లేకుండా మిగులు లిక్విడిటీని గ్రహించడం ద్వారా
3. వాణిజ్య బ్యాంకుల లిక్విడిటీ ఖర్చును స్థిరంగా ఉంచడం ద్వారా
4. బ్యాంకులకు తక్కువ వడ్డీ రేట్లకు దీర్ఘకాలిక ఋణాలను అందించడం ద్వారా

**16. సెబీ కొత్తగా ప్రవేశపెట్టిన టి+0 సెటిల్‌మెంట్ యొక్క ప్రధాన లక్ష్యం ఏమిటి?**

1. (లిక్విడిటి) ద్రవ్యలబ్ధిని పెంచడం మరియు స్టాక్ మార్కెట్‌లో (సెటిల్‌మెంట్ రిస్క్) పరిష్కార ప్రమాదాన్ని తగ్గించడం.
2. ఆర్థిక లావాదేవీలోని ఇతర పార్టీ (కౌంటర్పార్టీ) ప్రమాదాన్ని తగ్గించడం మరియు మార్కెట్ సామర్థ్యాన్ని పెంచడం.
3. పరిష్కారంపై మార్కెట్ అస్థిరత ప్రభావాన్ని సంభావ్యంగా తగ్గించడం.
4. మార్కెట్ భాగస్వాములకు (పార్టిసిపెంట్లు) కార్యాచరణ ఖర్చులను పెంచడం.

1. 1 మాత్రమే 2. 1,2 మాత్రమే
3. 1,2,3 మాత్రమే 4. పైవన్నీ

**17. క్రింది విధానాలలో మార్పిడి రేటు అస్థిరతను నిర్వహించడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) ప్రధానంగా దేనిని అనుసరించదు?**

1. ఆర్థిక విధాన సర్దుబాట్లు
2. విదేశీ మారక నిల్వలు
3. మార్కెట్ జోక్యం
4. సరళీకృత మారకపు రేటు నిర్వహణ పద్ధతి

**18. విదేశీ వాణిజ్య విధానం 2023 సందర్భంలో ఆర్‌బిఐ ప్రవేశపెట్టిన క్రొత్త చెల్లింపు పరిష్కార నిర్మాణం (సెటిల్‌మెంట్ ఫ్రేమ్‌వర్క్) యొక్క ప్రాముఖ్యత ఏమిటి?**

1. ఇది సరిహద్దు వాణిజ్యంలో భారతీయ కరెన్సీని (ద్రవ్యం/డబ్బు) ఉపయోగించడాన్ని నిరుత్సాహ పరుస్తుంది.
2. సరిహద్దు వాణిజ్యంలో భారతీయ కరెన్సీని ఉపయోగించడాన్ని ప్రోత్సహించడం దీని లక్ష్యం.
3. ఇది విదేశీ మారక నిల్వల అవసరాన్ని తొలగిస్తుంది.
4. ఇది ఎగుమతిదారులకు లావాదేవీ ఖర్చులను పెంచుతుంది.

**19. కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వాలకు రుణాలు మంజూరు చేసే అధికారం భారత రాజ్యాంగంలోని ఏ అధికరణం ద్వారా ఉంది?**

1. ఆర్టికల్ 292 2. ఆర్టికల్ 293
3. ఆర్టికల్ 294 4. ఆర్టికల్ 295

**20. 2023 లో ప్రపంచ బ్యాంక్ సరుకు రవాణా పని తీరు సూచీ (లాజిస్టిక్ పెర్ఫార్మెన్స్ ఇండెక్స్) లో భారతదేశం ర్యాంక్**

1. 15 2. 27 3. 38 4. 49

**21. జిఎన్‌పి డిఫ్లేటర్ పెరుగుదల డబ్బు కొనుగోలు శక్తిపై ఎలాంటి ప్రభావం చూపుతుంది?**

1. కొనుగోలు శక్తిని పెంచుతుంది.
2. కొనుగోలు శక్తిని తగ్గిస్తుంది.
3. కొనుగోలు శక్తిపై ప్రభావం ఉండదు.
4. కరెన్సీ విలువను పెంచుతుంది.

**22. పశువుల రంగానికి క్రెడిట్ గ్యారెంటీ పథకాన్ని ఏ సంస్థ ప్రవేశపెట్టింది?**

1. ఆర్థిక మంత్రిత్వశాఖ 2. నాబార్డ్
3. ఆర్‌బిఐ
4. పశు సంవర్ధక మరియు పాడిపరిశ్రమ శాఖ

**జవాబులు :**

**1)3, 2)1, 3)1, 4)4, 5)2, 6)3, 7)3, 8)4, 9)4, 10)3, 11)2, 12)3, 13)4, 14)2, 15)2, 16)3, 17)1, 18)2, 19)2, 20)3, 21)2, 22)4**

# AP/TG TET, DSC స్పెషల్ బయాలజీ




1. తేమగా ఉన్న రొట్టెపై బూడిదరంగులో చేరేది?
   1. శైవలం 2. శిలీంధ్రం
   3. ప్రోటోజోవా 4. వైరస్
2. శిలీంధ్రాలు పెరగటానికి అనువైన పరిస్థితి
   1. పొడి 2. నీరు
   3. తేమ 4.వాయుస్థితి
3. సూక్ష్మజీవులు ఎన్ని ప్రధాన సమూహాలుగా వర్గీకరించబడ్డాయి?
   1. 4 2.3 3. 2 4.5
4. అతిథేయి జీవి యొక్క కణాలలో మాత్రమే ప్రత్యుత్పత్తి జరుపుకునేవి?
   1. బాక్టీరియా 2. శిలీంద్రాలు
   3. వైరస్‌లు 4. శైవలాలు
5. క్రింది వాటిలో శైవలాలు గుర్తించండి?
   1. క్లమిడోమోనాస్ 2. స్పైరోగైరా
   3. పై రెండూ 4. అమీబా, పెన్సిలియం
6. ఆస్పర్జిలస్ అనేది ఒక
   1. వైరస్ 2. ప్రోటోజోవా
   3. శైవలం 4. శిలీంధ్రం
7. అమీబా, పారామీషియం ఈ వర్గానికి చెందుతాయి?
   1. శైవలాలు 2. ప్రోటోజోవా
   3. శైవలం 4. శిలీంధ్రం
8. పూర్వకాలం నుండి ఆల్కహాల్ ఉత్పత్తికి వీటిని ఉపయోగిస్తున్నారు?
   1. సూక్ష్మజీవులు 2. చిన్నజీవులు
   3. మొక్కలు 4. జంతువులు
   5. పైవన్నీ
9. ఏకకణయుత సూక్ష్మజీవులు
   1. బాక్టీరియా 2. వైరస్
   3. శైవలం 4. ప్రోటోజోవా
10. ఔషధాల తయారీలో ఉపయోగించే సూక్ష్మజీవి?
   1. బాక్టీరియా 2. వైరస్
   3. శైవలం 4. ప్రోటోజోవా
11. 1857లో కిణ్వణమును కనుగొన్న శాస్త్రవేత్త?
   1. రాబర్ట్ కోచ్ 2. రాబర్ట్‌హుక్
   3. లూయిపాశ్చర్ 4. ఫ్లెమింగ్
12. బేకింగ్ తయారీలో ఉపయోగపడే సూక్ష్మజీవి?
   1. బాక్టీరియా 2. ఈస్ట్
   3. ప్రోటోజోవా 4. శైవలం
13. 1798లో మశూచి వ్యాధికి టీకాను కనుగొన్న శాస్త్రవేత్త?
   1. ఎడ్వర్డ్ జెన్నర్ 2. అలెగ్జాండర్ ఫ్లెమింగ్
   3. లూయిపాశ్చర్ 4. రాబర్ట్‌కోచ్
14. నత్రజని స్థాపనకు తోడ్పడే సూక్ష్మజీవి?
   1. వైరస్ 2. శిలీంధ్రం
   3. శైవలం 4. బాక్టీరియా
15. చికెన్ పాక్స్‌గా పిలువబడే వ్యాధి?
   1. మశూచి 2. ఆటలమ్మ
   3. క్షయ 4. చికెన్ గున్యా

## సూక్ష్మజీవులు : స్నేహితులు - శత్రువులు



16. ప్లాస్మోడియం అనేది ఈ వ్యాధిని కలిగించే పరాన్నజీవి?
   1. బోదకాలు 2. డెంగ్యూ
   3. మలేరియా 4. కలరా
17. హెపటైటిస్ 'ఎ'ను కలిగించే సూక్ష్మజీవి?
   1. వైరస్ 2. బాక్టీరియా
   3. ప్రోటోజోవా 4. ఫంగస్
18. మన వాతావరణంలో నత్రజని శాతం?
   1. 78% 2. 21%
   3. 16% 4. 87%
19. బాసిల్లస్ ఆంత్రాసిస్‌ను కనుగొన్న శాస్త్రవేత్త?
   1. రాబర్ట్ హుక్ 2. రాబర్ట్ బ్రౌన్
   3. రాబర్ట్ రెమెక్ 4. రాబర్ట్ కోచ్
20. మాంసకృత్తులు, పత్రహరితం, కేంద్రక ఆమ్లాలు విటమిన్లలో ముఖ్యమైన భాగం?
   1. కార్బన్ 2. మెగ్నీషియం
   3. నత్రజని 4. ఆక్సిజన్
21. క్రింది వాక్యాలలో సరికాని వాక్యాన్ని గుర్తించండి?
   ఎ. ఒక శిలీంధ్రం నుండి పెన్సిలిన్ తయారు చేయబడినది.
   బి. ఈ రోజుల్లో శైవలాలు, ప్రోటోజోవాలు నుండి అనేక సూక్ష్మజీవ నాశకాలు ఉత్పత్తి చేయబడుతున్నాయి.
   1. ఎ మాత్రమే 2. బి మాత్రమే
   3. ఎ మరియు బి 4. ఏదీకాదు
22. జతపరచండి

| నిల్వచేసే పద్ధతి | ఆహార పదార్థాలు |
|---|---|
| 1. చక్కెరతో | ఎ. ఎండు ఫలాలు (డ్రై ఫ్రూట్స్), కూరగాయలు |
| 2. సాధారణ ఉప్పుతో | బి. మాంసం, చేపలు |
| 3. నూనె, వెనిగర్‌తో | సి. జామ్‌లు, జెల్లీలు, స్క్వాష్‌లు |
| 4. నిల్వ, ప్యాకింగ్ | డి. ఊరగాయలు |

   1. 1-ఎ,2-బి,3-సి,4-డి
   2. 1-డి,2-సి,3-బి,4-ఎ
   3. 1-సి,2-బి,3-డి,4-ఎ
   4. 1-సి,2-బి,3-ఎ,4-డి
23. క్రింది వాక్యాలలో సరికాని వాక్యాన్ని గుర్తించండి.
   1. దోమలు నీటిలో సంతానోత్పత్తి చేస్తాయి.
   2. ఈగలు, దోమలు రెండూ వివిధ వ్యాధులను వాహకాలుగా పనిచేస్తాయి.
   1. 1 మాత్రమే 2. 2 మాత్రమే
   3. 1 మరియు 2 4. ఏదీకాదు.
24. జతపరచండి.

| మానవునిలో కలిగే వ్యాధి | వ్యాధి జనకం |
|---|---|
| 1. చికెన్ పాక్స్ (ఆటలమ్మ) | ఎ. ప్రోటోజోవా |
| 2. మలేరియా | బి. బాక్టీరియా |
| 3. కలరా | సి. వైరస్ |
| 4. ఫైలేరియా | డి. నిమటోడా |

**జవాబులు :**
1)2, 2)3, 3)4, 4)3, 5)3, 6)4,
7)2, 8)1, 9)4, 10)1, 11)3, 12)2,
13)1, 14)4, 15)2, 16)3, 17)1, 18)1,
19)4, 20)3, 21)2,
22)3, 23)4, 24)4



D. Sai Sree Reddy
Content Writer
Cell 830944067

# SSC, RRB, PSC Police, Bank Exams — REASONING CODING-DECODING

**1. In a certain code language, STUDENT is written as RSTEDMS, then how would TEACHER would be coded?**
A) SZZDGEQ
B) SZDDGEQ
C) SDZDGDQ
D) SDZCGDQ
Ans : From the given data ,
STUDENT
S = 19-1 = 18 --> R
T = 20-1 = 19 --> S
U = 21-1 = 20 --> T
D = 4+1 = 5 --> E
E = 5-1 = 4 --> D
N = 14-1 = 13 --> M
T = 20-1 = 19 --> S
Similarly...... TEACHER :
T =20-1 = 19 --> S
E = 5-1 = 4 --> D
A =1-1 = 0 --> Z
C = 3+1 = 4 --> D
H = 8-1 = 7 --> G
E = 5-1 = 4 --> D
R = 18-1 = 17 --> Q
Ans : (C) = SDZDGDQ

**2. In a certain code language EASY is written as 5117. In the same code language, how will BEAM be written as?**
A) 2514 B) 4512
C) 2563 D) 4579
Ans. : EASY -->
"E" is the 5th alphabet in the series.
"A" is the first alphabet in the series.
"S" is the 19th alphabet in the series.
"Y" is the 25th alphabet in the series.
Hence, EASY = 5+1+19+25
=5+1+1+9+2+5
=5+1+10+7
=5+1+1+0+7
=5117
Similarly BEAM -->
"B" is the second alphabet in the series.
"E" is the 5th alphabet in the series.
"A" is the first alphabet in the series.
"M" is the 13th alphabet in the series.
Hence, BEAM = 2+5+1+13
=2+5+1+1+3
=2+5+1+4
=2514
Ans. : (A) = 2514

**3. In a certain code language ISSUE is written as 341145. In the same code language, what will be the code for DATES ?**
A) 4567 B) 340045
C) 4120519 D) 7600
Ans. : From the above data,
ISSUE -->
I S S U E
9 19 19 21 5
Multiplying the place value of each alphabet in the above series
= 9x19x19x21x5
= 341145
similarly : DATES -->
D A T E S
4 1 20 5 19
multiplying the place value of each alphabet in the above series
DATES ---> 4x1x20x5x19 =7600
Ans : (D) = 7600

**1. SPECIAL written as 65 in a certain code language. What will CONNECT be coded as?**
A) 70 B) 64 C) 32 D) 74
Ans. : SPECIAL -->
S+P+E+C+I+A+L
19+16+5+3+9+1+12
SPECIAL = 65
Sum of the place value of each alphabet in the alphabetical order.
Similarly
Connect --> C+O+N+N+E+C+T
3+15+14+14+5+3+20
CONNECT = 74
Answer (D) = 74



Dr. M.Reddi Ramu,
Professor, Viswam Engineering College (Autonomous),
Madanapalli

# ప్రపంచసుందరిగా బ్యాంకాక్‌భామ చువాంగ్‌శ్రీ



**ప్రపంచమంతా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన 72వ మిస్ వరల్డ్ పోటీలు మే 10 నుండి 31 వరకు మూడు వారాల పాటు సంస్కృతి, సౌందర్యం రెండింటి మేళవింపుగా తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిది. వరసగా రెండోసారి, మొత్తంగా మూడోసారి ఈ ప్రతిష్మాత్మక పోటీలు భారత్‌లో నిర్వహించారు. ఈపోటీల విశేషాలు...**

- ‘ఆల్ ఐస్ ఆఫ్ ది వరల్డ్ ఆర్ ఆన్ తెలంగాణ’ (ప్రపంచం కళ్ళన్నీ...తెలంగాణ వైపే) నినాదంతో హైదరాబాద్‌లో ఘనంగా జరిగాయి, ఈ పోటీల్లో 108 దేశాలకు చెందిన అందాల రాణులు కిరీటం కోసం పోటీపడ్డారు.
- తొలి సారిగా థాయ్‌లాండ్ దేశం నుంచి 72వ ప్రపంచ సుందరిగా ఓపల్ సుచాత చువాంగ్ శ్రీ ప్రపంచ సుందరి కిరీటాన్ని గెలుచుకుంది.
- ప్రపంచ సుందరి కిరీటాన్ని 72వ ప్రపంచ సుందరి ఓపల్ సుచాత చువాంగ్‌శ్రీ కు మిస్ వరల్డ్ 2024 క్రిస్టినా పిజ్కోవా అలంకరించినది.
- మొదటి రన్నరప్ ఇథియోపియా యువతి అసెట్ థెరజ్, రెండో రన్నరప్ మిస్ పోలండ్ మజా క్లాజా, మూడో రన్నరప్‌గా మార్టనిక్ మిస్ ఆరేలి జోచిమ్‌లు నిలిచారు.
- ప్రపంచ సుందరిగా గెలిచిన థాయిలాండ్ భామ ఓవల్ సుచాత శ్రీకు రూ.8.5 కోట్ల ప్రైజ్‌మనీ, నగలు, డిజైనర్ దుస్తులు లండన్‌లో ఏడాది పాటు నివాసం, బహుమతులు, ఏడాదిపాటు ఉచితంగా ప్రపంచ వ్యాప్తంగా ఉచిత విమాన ప్రయాణ సౌలభ్యం, స్టార్ హోటల్లో ఉచిత వసతి పొందనుంది.

**ఓపల్ సుచట చువాంగ్ శ్రీ**

- 21 ఏళ్ళ ఓపల్ సుచట బ్యాంకాక్ (థాయిలాండ్) లోని థమ్మసాట్ విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ సంబంధాలలో ప్రత్యేకత కలిగిన రాజకీయ శాస్త్ర విద్యార్థి మరియు మోడల్‌గా పని చేస్తుంది.
- ఈమె మిస్ యూనివర్స్ థాయిలాండ్ 2024, మిస్ వరల్డ్ థాయిలాండ్ 2025 విజేతగా నిలిచినది.
- 16 సంవత్సరాల వయస్సులో కణితి శస్త్రచికిత్స నుండి బయటపడిన తర్వాత ఆమె రొమ్ము క్యాన్సర్ అవగాహన కోసం “ఓపల్ ఫర్ హర్” ప్రచారాన్ని స్థాపించారు.
- 72వ మిస్ వరల్డ్ 2025 పోటీల్లో మనదేశం తరపున నందిని గుప్తా టాప్-20 కే పరిమితమైనది. రాజస్థాన్ కోటా గ్రామానికి చెందిన నందిని గుప్తా ఫెమినా మిస్ ఇండియా వరల్డ్‌గా ఎంపికైనది. గత ఏడాది ముంబైలో జరిగిన 71వ మిస్ వరల్డ్ పోటీల్లో భారత్ నుంచి పాల్గోన్న సునీల్ శెట్టి టాప్ 8లోకి వెళ్ళారు.
- గత ఏడాది మిస్ వరల్డ్ 2024 చెక్ రిపబ్లిక్‌కు చెందిన క్రిస్టినా పిజ్కోవా మార్చి 9, 2024న భారతదేశంలోని ముంబైలోని జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో మిస్ వరల్డ్ 2024 కిరీటాన్ని గెలుచుకున్నారు

**న్యాయ నిర్ణేతలు**

- పోటీలకు నటులు సోనూసూద్, రానా దగ్గుబాటి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, మిస్ వరల్డ్ గ్లోబల్ అంబాసిడర్ సుధారెడ్డి, మాజీ ప్రపంచ సుందరి మానుషి చిల్లర్, మాజీ మిస్ ఇండియా నమ్రత శిరోద్కర్, మాజీ మిస్ ఇంగ్లాండ్ కెరినా టిరెల్, 72వ మిస్ వరల్డ్ అఫిషియల్ స్టేజ్ డైరెక్టర్ డోనావాల్స్ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. జ్యూరీ చైర్ పర్సన్‌గా జూలియా మోర్లే వ్యవహరించారు.
- ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతలుగా 2016 మిస్ వరల్డ్ స్టెఫానీ డెల్, ప్రజెంటర్ సచిన్ కుంభార్ వ్యవహరించారు.
- పోటీల ప్రారంభ, ముగింపు, గ్రాండ్ ఫినాలే వేడుకలు




హైదరాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియంలో ‘బ్యూటీ విత్ ఏ పర్పస్’ నినాదంతో నిర్వహించారు.

**మిస్ వరల్డ్’ పోటీల వేదికలు**

- మన దేశంలో మూడోసారి ‘మిస్ వరల్డ్’ పోటీలు నిర్వహించారు. గతంలో 46వ మిస్ వరల్డ్ పోటీలు 1996లో బెంగుళూరు, 71వ మిస్ వరల్డ్ పోటీలు 2024 ముంబై, 72వ మిస్ వరల్డ్ పోటీలు తెలంగాణలోని హైద్రాబాద్‌లో నిర్వహించారు.
- బ్రిటన్ తరవాత వరసగా రెండు సార్లు ఇండియా మిస్ వరల్డ్ పోటీలకు అతిథ్యం ఇచ్చింది.

**మిస్ వరల్డ్ చారిత్రిక నేపథ్యం**

- తొలి మిస్ వరల్డ్ పోటీ నిర్వహకులు ఎరిక్ మోర్లే
- 1951లో మొదటి మిస్ వరల్డ్ స్వీడన్‌కు చెందిన ‘కికి’ కెరెస్టిన్ హకాన్‌సన్ విజేతగా నిలిచినది.
- భారత్ ఇప్పటివరకూ ఆరు మిస్ వరల్డ్ టైటిళ్లను గెలుచుకుంది.

1. 16వ రీతా ఫారియా పావెల్(1966), ముంబై
2. 44వ ఐశ్వర్యరాయ్ (1994)-కర్ణాటక,
3. 47వ డయానా హేడెన్ (1997)-హైద్రాబాద్,
4. 49 యుక్తాముఖి (1999)-మహారాష్ట్ర,
5. 50వ ప్రియాంక చోప్రా (2000)-బిహార్
6. 67వ మానుషీ చిల్లర్ (2017)-హర్యానా

- మిస్ వరల్డ్ పోటీల్లో అత్యధిక మిస్ వరల్డ్ టైటిళ్ళను భారత్ 6 సార్లు, వెనిజులా 6 సార్లు గెల్చుకుంది

**మిస్ వరల్డ్ పోటీలకు అతిధ్యం ఇచ్చిన దేశాలు**

- అత్యధికసార్లు అతిధ్యం ఇచ్చిన దేశం ఇంగ్లాండ్ 45 సార్లు, చైనా 9 సార్లు, దక్షిణాఫ్రికా 7 సార్లు, భారత్ 3 సార్లు (1996, 2024, 2025)
- **అత్యధిక కాలం మిస్ వరల్డ్‌గా** : ఇప్పటివరకూ అత్యధిక కాలం మిస్ వరల్డ్‌గా కొనసాగింది జమైకాకు చెందిన టోనీ-ఆన్ సింగ్. 2019లో టైటిల్ గెలుచుకున్న ఈ అందాలరాణి 2021 వరకూ కొనసాగింది. కొవిడ్-19 కారణంగా 2020 మిస్ వరల్డ్ ప్రదర్శనలు రద్దు కావడంతో ఈ అవకాశం దక్కింది
- **అత్యల్ప కాలం మిస్ వరల్డ్‌గా :** మిస్ వరల్డ్ టైటిల్లో అతి కొద్ది కాలం కొనసాగింది వెస్ట్ జర్మనీకి చెందిన గబ్రీల్లా బ్రమ్. 18 ఏళ్ల ఈమె మిస్ వరల్డ్ టైటిల్ గెలుచుకున్న 18గంటలకే రిజైన్ చేసిందట.
- అందంతోపాటు వ్యక్తిత్వం : 1980 నుంచి మిస్ వరల్డ్ పోటీల్లో అందంతోపాటు వ్యక్తిత్వం, తెలివితేటలను కూడా పరిగణనలోకి తీసుకోవడం మొదలు పెటారు.
- **హ్యూమాన్‌టేరియన్ అవార్డు :** గొప్ప సేవా కార్యక్రమాలు చేపడుతున్న వారికి ‘హ్యూమాన్ టేరియన్ అవార్డును’ మిస్ వరల్డ్ పోటీల సందర్భంగా అంద చేస్తారు.
- మిస్ వరల్డ్ 2025 పోటీల్లో బాలివుడ్ నటుడు, సామాజిక సేవకుడు, సూద్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, సోమసూద్‌కు మిస్ వరల్డ్ 2025 ఫైనల్స్ వేడుకలో ప్రతిష్మాత్మక హ్యూమానిటేరియన్ అవార్డును దగ్గుబాటి రాణా అందచేశారు. సూద్ ఫౌండేషన్ రొమ్ము క్యాన్సర్‌తో బాధపడుతున్న మహిళలకు ఉచితంగా శస్త్రచికిత్సలు జరిపిస్తూ అందుకుంటుంది.
- **మిస్ వరల్డ్ అంబాసిడర్‌గా** : మిస్ వరల్డ్ అంబాసిడర్‌గా ఎంఈఐఎల్ డైరెక్టర్ సుధారెడ్డి నియమితులైనారు.
- బ్యూటీ విత్ ఎ పర్పస్ : బ్యూటీ విత్ ఎ పర్పస్ విజేత ఇండోనేషియ భామ మోనిక కెజియ సెంబరింగ్ ఎంపికైనారు.
- ‘హ్యూమాన్‌టేరియన్ అవార్డును’ 71వ మిస్ వరల్డ్‌లో రిలయన్స్ ఫౌండేషన్ ఛైర్ ఫర్సన్ నీతు అంబానికి ప్రధానం చేశారు.

**ప్రపంచ అందాల రాణి ధరించే కిరీటంప్రత్యేకతలు**

- ప్రపంచంలోని అత్యంత పురాతన, ప్రతిష్టాత్మకమైన అందాల పోటీల్లో మిస్ వరల్డ్ పాజెంట్ ఒకటి. దీన్ని 1951లో బ్రిటిష్ టెలివిజన్ హోస్ట్ ఎరిక్ మోర్లీ ప్రారంభించారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి మొదటి నాలుగేళ్లూ కిరీట ధారణ ఏమీ జరగలేదు. 1955 నుంచి మాత్రమే కిరీట ధారణ సంప్రదాయం మొదలైంది.
- 1970 వరకూ దీన్ని మిస్ యూకే కిరీటంగా పిలిచేవారు.
- ప్రస్తుతం మిస్ వరల్డ్ పోటీల్లో వినియోగిస్తున్న కిరీటాన్ని బ్లూ క్రౌన్‌గా పిలుస్తున్నారు.
- ప్రస్తుతం ఉపయోగిస్తున్న క్రౌనీని జపాన్‌కు చెందిన మికిమోటో అనే సంస్థ 2017లో డిజైన్ చేసింది. ఈ క్రౌన్ విలువ సంగతేమో కానీ... దీన్ని 2 మిలియన్ అమెరికన్ డాలర్లకు భీమా చేశారు.
- అసలు దాన్ని తుది పోటీల్లో జరిగే విజేతగా నిలిచిన అందాల రాణికి కిరీటధారణ వేడుకలో మాత్రమే వాడతారు.
- ఆ తర్వాత విజేత రెప్లికాతోనే (రెప్లికా అంటే అసలు వస్తువు యెక్క ప్రతి రూపం) ఇతర కార్యక్రమాలకు హాజరవుతారు. ఇది కూడా చాలా ఖరీదైనది.
- ప్రసుత కిరీటం బంగారు రెమ్మలు ఉన్నాయి. వాటిని ముత్యాలు, వజ్రాలతో అలంకరించారు.
- నీలి రంగు గ్లోబ్, దాని చుట్టూ వైట్ గోల్డ్‌లో మెరిసిపోయే ఆరు తెల్లటి బ్రాంచెస్... వజ్రాలు, ముత్యాలు, నీలాలు, స్పటికం వంటి జాతి రత్నాల మేళవింపుతో దీన్ని తీర్చిదిద్దారు. ఇందులో ఏర్పాటు చేసిన ఆరు శాఖలూ ఆరు ఖండాలకు సూచిక. నీలం, తెలుపు రంగులు... దేశాల మధ్య సమగ్రతను స్పష్టం చేస్తాయి. అంతేకాదు, ఈ కిరీటాన్ని విజేత తలకు సరిపోయేలా, అవసరాన్ని బట్టి సర్దుబాటు చేసుకునే విధంగా తయారుచేశారు.

**ముసిరిన వివాదం..**

మిస్ ఇంగ్లండ్ మిల్లా మాగీ మే 16న అందాల పోటీ నుంచి తప్పుకోవడం వివాదానికి దారితీసింది. మిస్ వరల్డ్ నిర్వాహకులపై ఆమె తీవ్ర ఆరోపణలు గుప్పించడం సంచలనం రేపింది. అయితే మిల్లా మాగీ నిరాధార ఆరోపణలు చేసిందని మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ సీఈవో జూలియా మోర్లీ స్పష్టం చేశారు.



అనంతారపు కృష్ణయ్య, డైరెక్టర్
శ్రీ సాయి కోచింగ్ సెంటర్, కోదాడ
సూర్యాపేట (జిల్లా), 99487 50605

## విద్య, ఉద్యోగ సమాచారం



**తెలంగాణ ఎప్ సెట్ కౌన్సెలింగ్**

తెలంగాణలో ఇంజినీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్ ప్రవేశాల కోసం ఎప్ సెట్ కౌన్సిలింగ్‌ను ఉన్నత విద్యా మండలి మూడు దశల్లో నిర్వహించాలని నిర్ణయించింది. మొదటి ఫేజ్ కౌన్సిలింగ్ ప్రక్రియ జూన్ 28 ప్రారంభం అవుతుంది.

**ఫస్ట్ ఫేజ్ కౌన్సిలింగ్ షెడ్యూల్:**

- ❖జూన్ 28న ప్రారంభం
- జూన్ 28 నుంచి జులై 7 వరకు అప్లై, పేమెంట్, స్లాట్ బుకింగ్ ప్రక్రియ
- జులై 1 నుంచి 8 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్
- జులై 6 నుంచి 10 వరకు కాలేజీల ఎంపిక
- జులై 10 ఆప్షన్ల ఫ్రీజింగ్
- జులై 13న మాక్ సీట్ కేటాయింపు
- జులై 14, 15 న కాలేజీల ఎంపికల మార్పులకు అవకాశం
- జులై 18న ఫస్ట్ ఫేజ్ సీట్ల కేటాయింపు
- జులై 18 నుంచి 22 వరకు ట్యూషన్ ఫీజు చెల్లింపు, వెబ్ సైట్ లో రిపోర్ట్ చేసే వీలు

**ఎప్ సెట్ సెకండ్ ఫేజ్:**

- ❖జులై 25న సెకండ్ ఫేజ్ ప్రారంభం
- జులై 26న ధ్రువపత్రాల పరిశీలన
- జులై 26,27 తేదీల్లో కాలేజీల ఎంపిక చేసే అవకాశం
- జులై 30న సీట్ల కేటాయింపు
- జులై 31 నుంచి ఆగస్టు 2 వరకు కాలేజీల్లో విద్యార్థుల రిపోర్టింగ్

**చివరి ఫేజ్ ఎప్ సెట్ కౌన్సిలింగ్:**

- ❖ఆగస్టు 5న ప్రక్రియ ప్రారంభం
- ఆగస్టు 6న సర్టిఫికెట్ల వెరిఫికేషన్
- ఆగస్టు 6,7న తేదీల్లో కాలేజీల ఎంపిక
- ఆగస్టు 10న సీట్ల కెటాయింపు
- ఆగస్టు 11 నుంచి 13 వరకు కాలేజీల్లో రిపోర్టింగ్

**తెలంగాణ పాలిసెట్ 2025 కౌన్సెలింగ్**

తెలంగాణ పాలిసెట్ 2025 తొలి విడత కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. విద్యార్థులు ఆన్‌లైన్ విధానంలో జూన్ 28వ తేదీ వరకు ధ్రువపత్రాల పరిశీలనకు కోసం స్లాట్ బుకింగ్ విండో ఓపెన్ అయింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మొత్తం 59 ప్రభుత్వ, 57 ప్రైవేట్ కాలేజీల్లో మొత్తం 29,263 డిప్లొమా సీట్లు అందుబాటులో ఉన్నాయి. పాలిటెక్నిక్‌లో 100 శాతం సీట్లను కన్వీనర్ కోటా కిందే భర్తీ చేయనున్నారు. తెలంగాణ పాలిసెట్ కౌన్సెలింగ్ 2025 ప్రక్రియ మొత్తం 2 విడతల్లో జరగనున్న సంగతి తెలిసిందే. తొలి విడత సర్టిఫికెట్ వెరిఫికేషన్ స్లాట్ బుకింగ్ ఇప్పటికే ప్రారంభమవగా.. తుది విడత జూలై 9 నుంచి ప్రారంభమవుతుంది.

**ఏడాదిలో రెండు సార్లు పదో తరగతి పరీక్షల నిర్వహణ**

ఏడాదిలో రెండు సార్లు పదో తరగతి పరీక్షల నిర్వహణకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) ఆమోదం తెలిపింది. ఈ విధానం 2026 నుంచి అమలులోకి వస్తుంది. కొత్త విధానం ప్రకారం తొలి విడత పదో తరగతి పరీక్షలను తప్పనిసరిగా విద్యార్థులు అందరూ రాయాలి. తొలి విడత పరీక్షలు ఫిబ్రవరి నెలలో జరుగుతాయి. రెండో విడత పరీక్షలు మే నెలలో జరుగుతాయి. మే లో జరిగే పరీక్షలు ఆప్షనల్. అంటే మార్కులు పెంచుకోవాలని భావించే విద్యార్థులు ఈ పరీక్షలు రాయవచ్చన్నమాట. రెండు విడతల్లో మంచి స్కోర్‌ను పరిగణనలోకి తీసుకుంటారు.